83వ రోజుకు చేరుకున్న దీక్షలు

దీక్షలో కూర్చున్న సాధన సమితి సభ్యులు

బోథ్, అక్టోబర్ 6: బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 83వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సాధన సమితి సభ్యులు కూర్చున్నారు. వీరికి వివిధ సంఘాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు.

ఎంపీపీని కలిసిన గిరిజనులు

ఎంపీపీ తుల శ్రీనివాస్‌తో పెద్దగూడ గిరిజనులు

బోథ్, అక్టోబర్ 6 : చింతల్‌బోరి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దగూడ గిరిజనులు శుక్రవారం బోథ్‌లోని తన ఛాంబర్‌లో ఎంపీపీ తుల శ్రీనివాస్‌ను కలిసి గ్రామంలోని సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో గ్రామాన్ని సందర్శిస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను చూసి ప్రభుత్వానికి నివేదించి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ఎంపీపీని కలిసిన వారిలో సర్పంచ్ రుక్మిణీరాం దాస్, గ్రామ పటేల్ శేఖ్‌రావ్, లింగు, నాగారావ్, యువకులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

సర్పంచ్‌కు ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

నేరడిగొండ, అక్టోబర్ 6 : రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం మండలంలోని తర్నం గ్రామంలో నూతన విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.2 లక్షల ప్రొసీడింగ్ కాపీని స్థానిక సర్పంచ్ విశాల్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం గ్రామంలో బతుకమ్మ చీరలు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, యువజన సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీలాదేవికి సన్మానం

నీలాదేవిని సన్మానిస్తున్న అధికారులు

ఇచ్చోడ, అక్టోబర్ 6: హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో రెండోసారి నియతులై బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుప్రం నీలాదేవిని శుక్రవారం పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాయిసిడాం చిత్రు, ఆర్డీవో కాగజ్‌నగర్ కుమ్రం తెలంగ్‌రావ్, త్రియంబక్ రావ్, డిప్యూటీ తహసీల్దార్ తొడసం మనోహర్, రిటైర్డ్ హెచ్‌డబ్ల్యూవో నైతం మనోహర్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

భీంపూర్, అక్టోబర్ 6 : గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించడంతోనే ఆరోగ్యంగా ఉంటారని భీంపూర్ పీహెచ్‌సీ హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్ అన్నారు. భీంపూర్, వడూర్, అంతర్గాం గ్రామాల్లోని ప్రతి వాడలో సిబ్బందితో కలిసి తిరిగారు. మురుగు కాలువలు పరిశీలించారు. నీరు నిల్వ ఉంటే డెంగీ లాంటి జ్వరాలు వస్తాయని వివరించారు. ఈ విషయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారి వెంట సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది దివ్య, సుజాత, సరస్వతి, ఆశకార్యకర్తలు ఉన్నారు.

విద్యార్థులకు పోషక విలువతో అల్పాహారం

- అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- బోథ్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభం

విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా

బోథ్, అక్టోబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పోషక విలువతో కూడిన అల్పాహారం అందజేస్తున్నట్లు ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా అన్నారు. శుక్రవారం బోథ్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారంలో రోజుకో మాదిరిగా మెనూ ప్రకారం అల్పాహారం అందిస్తారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు శారీరకంగా ధృడంగా ఉండడానికి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం వడ్డించి వారితో కలిసి తిన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వికాస్ మహాతో, ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, సర్పంచ్ సురేందర్‌యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఎంఈవో భూమారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు పోశెట్టి, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు పండుగ కానుక

ఉట్నూర్: మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

ఉట్నూర్, అక్టోబర్ 6 : ఆడబిడ్డలకు ప్రభుత్వం ఏటా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తోందని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. మండలంలోని లక్కారం గ్రామంలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్, నాయకులు సోనేరావ్, రవీందర్, లింగగౌడ్, సాదని సురేశ్, వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్, అక్టోబర్ 6 : మండలంలోని సొనాల గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ సీ సదానందం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆర్ గంగామణి, వార్డు సభ్యులు భోజరాజ్, జీవన్, కల్పన, హెచ్ఏ లింగారెడ్డి, పోసాని, లోలపు పోశెట్టి, అమృత్ రావ్, మునేశ్వర్ సోమన్న, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

తాంసి, అక్టోబర్ 6: మండలంలోని కప్పర్ల, తాంసి, పొన్నారి గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరెలు సర్పంచ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు, సర్పంచ్‌లు రత్న ప్రకాశ్, వెంకన్న, సదానందం, ఉపసర్పంచ్ కాంత్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, మహేశ్, ఐకేపీ రమేశ్ పాల్గొన్నారు.

నేరడిగొండ, అక్టోబర్ 6 : మండలంలోని లింగట్ల, నంద్యానాయక్‌తండా, చింతగూడ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరెలు, యువకులకు స్పోర్ట్స్ కిట్స్ నేరడిగొండ పీఏసీఎస్ చైర్మన్ కిశోర్‌సింగ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వర్ణాంజలి, పాఠశాల ఉపాధ్యాయుడు బాపూజీ నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

తాంసి: కప్పర్లలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సదానందం

నేరడిగొండ: లింగట్లలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిశోర్‌సింగ్

ఆధునాతన టెక్నాలజీతో బోధన

తాంసి, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునాతన టెక్నాలజీతో విద్యాబోధన కొనసాగుతుందని ఎంఈవో శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని పొన్నారి, తాంసి, కేజీబీవీ తాంసి, గోట్కూరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు మూడు డిజిటల్ ప్యానెల్ బోర్డులు ప్రభుత్వం మంజూరు చేయడంతో అందజేశారు.

శాంతియుత మార్గాన్ని అనుసరించాలి

ఇంద్రవెల్లి, అక్టోబర్ 6: సమస్త మానవాళికి మైత్రి కరుణ, శాంతి సందేశానిచ్చిన బుద్ధుడి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని భారతీయ బౌద్ధమహాసభ మండలాధ్యక్షుడు దుండే సంతోష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అశోక్ బుద్ధవిహార్‌లో కొనసాగుతున్న వర్షవాస్ కార్యక్రమంలో భాగంగా 95వ రోజు బుద్ధ, దమ్మ, సంఘ వందన స్వీకరించారు. ముందుగా పలువురు బౌద్ధ ఉపాసకులు గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో బుద్ధుని బోధనలు అనుసరిస్తే ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ నాయకులు ప్రదీప్, గోపీనాథ్, మహిళలు దివ్య, అంజలి, సత్యభామా, పంచశీల, జ్ఞాన్‌బాయి, రమాబాయి, వైశాలి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 6 : సిరికొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్యోగోన్నతిపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణారెడ్డితో పాటు ఉపాధ్యాయుడు నవనీత్ కుమార్, ఎంఈవో ఉదయరావ్, ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన భాస్కర్, ఉషా, బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు సునీల్, ఉపాధ్యాయుడు చంద్రకాంతను శుక్రవారం పీఆర్టీయూ సిరికొండ శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాంతయ్య, సభ్యులు శ్రీనివాస్, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పాత్ర కీలకం

ఇంద్రవెల్లి, అక్టోబర్ 6 : స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పాత్ర కీలకమని వడ్డేర సంఘం జిల్లా అధ్యక్షుడు జల్పేట్ గోవింద్ అన్నారు. మండల కేంద్రంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వడ్డె ఓబన్న వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల నాయకులు దేవకతే ఎల్లప్ప, సంజీవ్, సూర వెంకటి, విజయ్, మనోజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యాదవ మహాసభను విజయవంతం చేయాలి

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 6 : హైదరాబాద్‌లోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 8వ తేదీన నిర్వహించే యూనిట్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ యాదవ మహాసభను విజయవంతం చేయాలని యాదవ సంఘం మండలాధ్యక్షుడు గొల్ల రాజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం సిరికొండలోని మండలాధ్యక్షుడి ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కత్తెర వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఆవుల రవి, కార్యదర్శి అంజన్న, కోశాధికారి బత్తిని రాములు, వెంకటేశ్, జక్కుల నర్సయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఇచ్చోడ, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో శుక్రవారం ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులపై డాక్టర్ సాగర్ అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వాలను గుర్తించి పారబోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్‌లో డెంగీ, మలేరియా, డయేరియా వ్యాధులు రాకుండా ప్రతి శుక్ర, మంగళవారాల్లో ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ పాఠశాల చుట్టూ పక్కన డెంగీ పాజిటివ్ కేసు రావడంతో పాఠశాలకు వెళ్లి విద్యార్థులు, ఉపాధ్యాయులకు దోమల లార్వాల గురించి అవగాహన కల్పించారు. అలాగే నిల్వ ఉన్న నీటిలో తిమోపాస్ మందు వేయించారు. కార్యక్రమంలో ఎస్ యూవో రవీందర్, హెచ్ఎస్ ఉత్తమ్‌సింగ్, హెచ్ఏ రాథోడ్ కైలాస్ పాల్గొన్నారు.